# ఇంతకీ నేనెవర్ని?

సి. ప్రేమజ



నువ్వు 'సీత' వా ?

కాను.

మరి 'రాధ' వా ?

రాధనీ కాను.

అయితే, నువ్వెవరివి ?

నిజమే, ఇంతకీ నేనెవర్ని ?

నీ ముందు రెండు ఉత్తరాలు !

నీకు ఎటువంటి 'ఆసక్తి' లేని వ్యక్తుల నుంచి వచ్చిన స్టైల్, లైఫ్‌లెస్ ఉత్తరాలు!

ఉత్తరాల గురించి మర్చిపో...

కానీ...

నువ్వు రావ్‌ని మర్చిపోగలవా? తక్షణంలో?

లేను...రావ్‌ని నేను ఎలా మర్చిపోగలను ?...

ఎప్పుడప్పుడు నీకు నీలోని 'సీత భాగం' పైకి తొంగిచూస్తూ వుంటుంది. శేఖర్ విశాల హృదయం, అతనికి నీ మీదవున్న అనురాగం, నమ్మకం, నీకు శేఖర్ విలువని చాటిచెప్తాయి.

అప్పుడు ...

నువ్వు 'సీత'లా పవిత్రంగా పతివ్రతలా వుండా అని అనుకుంటావ్, కానీ...

"సికర్ ..." మంటూ నీ ముందు ఉత్తరం !

నువ్వు నిర్లిప్తంగా విప్పిన ఉత్తరంలో, "అన్ఎక్స్‌పెక్టెడ్" గా రావ్ !

'మున్నీ !"

(టయిన్‌లో రమ్ + విస్కీ కలిపి తాగుతూ, మెల్లిగా రెండోజులకి ఇల్లు చేరాను. నీ కంపెనీ నన్ను ఎంత ఎక్స్టసీలో ముంచి వేసిందో నేను మాటల్లో చెప్పలేను. ఈ అనుభూతిని జెన్ బుద్ధిజంలో 'సెటోరి' అంటారు. ఇట్ ఈజ్ నథింగ్ లైక్ 'నిర్వాణ' నువ్వు నా పక్కనే వున్నా, లేకపోయినా వున్నట్లు అదేమిటో ఇన్ఎక్స్ప్లికబుల్ ! ఏవో విషన్స్ కలర్సు, ఎరుపు —

బియాండ్ వర్డ్స్.

మున్నీ ఐయామ్ ఎలోన్ —

ఎక్కడో —

హిమాలయాల మంచు చరియలు !

డోన్ట్ మిసండర్‌స్టాండ్.

రావ్.

వెనక్కి వెళ్లు —

ఎంతో ఎంతో వెనక్కి నడువు.

ఓ మనసా !

ఎసిమిలేట్ యువర్ సెల్ఫ్ !

ఆవులు ఆహారాన్ని నెమరువేసుకున్నట్లు.

తొందరలో మింగిన గడ్డిని వంట కట్టించుకుని, జీర్ణం చేసుకోడానికి తాపీగా కూర్చుని నములుతూ ...

నవ నవ, పచ పచ ...

పచ నవ, నచ పచ ...

నీ లేత నీలిరంగు వెంకటగిరి చీరని మార్చి నీ ఎరని గద్వాల్ చీరని కట్టుకోమని, మేచింగ్‌గా ఎర్రటి గాజు గాజులని వేసుకోమని రావ్ నిన్ను రిక్వెస్ట్ చేస్తున్నాడు.

నువ్వు ...

బహుశః, సీత + రాధ = - నేను. (అనుకుంటాను.)

అంటే ?

నేను రామాయణం చదువుతున్నప్పుడు రామ భక్తురాలినీ, భాగవతం చదువుతున్నప్పుడు కృష్ణభక్తురాలినీ అయిపోతూ వుంటాను.

అంటే ?

నా హృదయంలో —

రామ, కృష్ణులిద్దరికీ స్థానం వుంది.

*　　*　　*

ఇప్పుడు

నువ్వు నీ ఇంట్లో

వీధి తలుపుకి దగ్గిరగా వేసివున్న మంచం మీద ...

పోస్ట్‌మేన్ అడుగుల సవ్వడి,

తరువాత

తలుపు క్రింద సందులోంచి, 'సర్ర్...' మంటూ

తన రాకని తెలియపరుస్తూ వచ్చే ఉత్తరాల ధ్వని కొరకు వేచి వున్నావ్.

అదుగో ...

'సర్ర్...' మన్న శబ్దం ...

ఇంకొక క్షణంలో,

నీ ముందు ఉత్తరాలు !

నీ గుండె వేగంగా కొట్టుకుంది.

నువ్వు అప్రయత్నంగా కళ్ళు మూసుకుంటావ్.

నీకళ్లల్లో, నీమనస్సు లోతుల్లో ఇంద్రధనుస్సు రంగుల్ని చూస్తావ్.

కానీ...

నువ్వు ఆ రంగుల్లో —

పూర్తిగా మునిగిపోక ముందే,

నీ కళ్ళని తెరుస్తావ్, ఆత్రుతని చంపుకోలేక !

రావ్‌ని మర్చిపోదామన్నా,

మర్చిపోనీకుండా—

నువ్వు వుంటున్న యిదే 'గృహం'లో, నీ కొరకు రావ్ వేసిన ఆ తోటలో, అందులోని ప్రతి మొక్కలో, మీ ఆయన రోజూ త్రాగే విల్సు ఫ్లేక్ సిగరెట్ల పొగలో, ఖాళీ బీర్, బ్లేక్‌నైట్ విస్కీ సీసాలలో, రావ్ మీ ఆయనకి కానుకగా యిచ్చిన జేంబూ ఏష్‌ట్రేలో, మీ డ్రాయింగ్ రూమ్‌లో అతి పచ్చగా అందంగా, అల్లుకొన్న 'డబ్బు మొక్క' లో యింకా, యింకా...ఎన్నిట్లోనో నీకు రావ్ కన్పిస్తున్నాడు, ఇప్పుడు, అంటే ఈ క్షణంలో...

"అమ్మా"...

పాప నీ వొళ్లో కూర్చుని హోంవర్కు చూపిస్తోంది. నీ గుండె కోత గాయం, నీ మనస్సులోని సంఘర్షణ, ఐదేళ్ల నీ పాపకి అర్థం కాదు.

కానీ...

నీ భర్త శేఖర్ ?

శేఖర్‌కి నీ మీద వున్నఅపారమైన ప్రేమ?

శేఖర్ కి నీ మీద వున్న ప్రేమని తల్చు

"ఎక్సెస్ ఆఫ్ ఎనీ థింగ్ ఈజ్ బేడ్"...

శేఖర్ విలువ గురించి నువ్వు 'అతి' గా ఆలోచించినప్పుడు నీకు మధ్య మధ్యని రావ్ విలువ కూడా ఎందుకో గుర్తుకి వస్తూ వుంటుంది.

అప్పుడు ...

నీకు నీ హృదయంలోని రెండో వేపున వున్న 'రాధ' కూడ గుర్తుకి వస్తుంది.

కానీ ...

నీలో యిద్దరికీ స్థానం వుంది కదూ ?

సీత ! — ... రాధ !

హే భగవాన్ !

నేను పూర్తిగా సీతనెందుకు కాను ? !

పోనీ ...

పూర్తిగా రాధనైనా అయ్యాను కాను !?!

నేను సగం సీతని !


సగం రాధనీ !

నేను సీతారాధమ్మని ...

మళ్లీ అదుగో ...

పోస్ట్‌మేన్ అడుగుల సవ్వడి !

ఈవెనింగ్ పోస్ట్ కాబోలు !




'ఎందుకు యిప్పుడు మళ్లీ (డన్ మార్చుటం' అని అంటూనే రావ్‌ఇప్పుడు హిప్నటైజ్ అయిపోతావు.

ఎర్రని చీర కుచ్చెళ్లని దోపుకుంటూ —

నీ భర్తని తల్చుకుంటావ్.

ఆఫీస్‌లో నీ కోటిగుండెల శేఖర్ !

నీది, నీ శేఖర్‌ది విడలేని వివాహ అనుబంధం.

రావ్, శేఖర్‌లది అపారమైన స్నేహబంధం.

ఆ స్నేహానికి 'మూల్యం' కట్టగలవా నువ్వు ?

అయినా, అన్నీతెలిసి, అర్థం చేసుకుంటూ కూడ రావ్‌ఇప్పుడు దాసీగా ఎందుకు మారిపోతున్నావ్ ?

ఏందుకు ?

అది ప్రేమా?...పిటీయా ?...ఆరాధనా?

మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్

ఎడ్మిరేషన్...లవ్...లైకింగ్-ఆర్ మేడ్

?...

యూ. ఎస్. ఏ ?

చైనా ?

జపాన్ ?

ఇండియా ?

ఎక్కడ ?

ఆన్సర్...స్సర్...ర్...

నీకు కాళ్లలోంచి వణుకు,

గుండెని కోస్తున్న బాధ,

నీరసం...

రావ్ అడుగుతున్నాడు నిన్ను—

'ఏం అలా వున్నావ్ ?' అని.

నువ్వు జవాబు చెప్పలేకపోతావు.

గుండె గొంతులో అడ్డుకున్నట్లుంది.

నీకు నీ మీద అసహ్యం కల్గుతోంది.

నీ కళ్లల్లో అప్రయత్నంగా నీళ్లు.

**1975 - ఫలితాలు**

మీరు వ్రాస్తున్న వేళ తెల్పుచు ఏదేనా పువ్వు పేరు లేదా అక్షరంపేరు మాత్రం తెల్పండి. 12 నెలలకు మీ జీవిత ఫలితాలు రు. 5/— లకే (Rs. 5/- only) తెల్పబడతాయి.

**"DESTROYER"**

డిస్ట్రాయర్ అసహ్యమైన, అనవసరమైన వెంట్రుకలను 3నిమిషాలలో కుదుళ్ళనుంచి పూర్తిగ తొలగిస్తుంది. తిరిగి రాకుండ నివారిస్తుంది.

డిస్ట్రాయర్ చర్మాన్ని మెత్తగ, మృదువుగ శిశువు చర్మంవలె ఉంచుతుంది. చర్మానికి మంట పుట్టించదు, నిరపాయకరమైనది. వెల బుడ్డి 1కి రు. 3 లు పోస్టేజిఅదనం. పూర్తి కోర్సు 3 బుడ్లు రు. 8—00

**UNITED COMMERCIAL CO,**
**(A. M. W/2/75) Beat No. 32,**
**Ambala Cantt - 133001 (N. I.)**

**తలనొప్పి!**
**తలనొప్పి!**
**తలనొప్పి!**



**కేవలము ఒక్క**
**అవేదన్® ప్లస్**



**సత్వరమైన, నిశ్చయమైన నివారణ యిస్తుంది!**

SARABHAI CHEMICALS PRIVATE LIMITED

Shilpi-SC-6A/74 Tel

# ఇంతకీ నేనెవర్ని?

రావ్ హడావిడి.

గ్లూకోన్,...బెరిన్ మాత్ర...హార్లిక్సు...

తెల్ల మొఖం వేసుకుని నీ కేసి చూస్తున్న పాప.

ఈ ఇంట్లో—

శేఖర్ లేకుండా...

రావ్‌తో ...

నీకు ఏదో భయం.

భయంలోనే బలం.

"లెట్స్ గో అవుట్..."

'నీకు నీర్సంగా వుంటే వద్దులే' రావ్.

'లేదు. అయామ్ ఆల్‌రైట్, పదండి.'

నువ్వు, పాప, రావ్

ఒకే రిక్షాలో...

గేలార్డ్‌లో లంచ్...తందూరీ,...మలాయ్ కోఫ్తా...కట్‌లెట్స్...

* * *

ఆరు సంవత్సరాల క్రితం

నీకు పెళ్ళయిన కొత్తలో, నువ్వు శేఖర్‌తో కలసి ఇదే 'గేలార్డ్' లో తిన్న మసాలా దోసెని మర్చిపోగలవా? ఇప్పుడు? ఈ క్షణంలో?

లేను

ఎప్పటికీ మర్చిపోలేను.

నేను శేఖర్‌కి అన్యాయం చేస్తున్నానా?

శేఖర్‌కి అంతా తెల్సు.

తెలిసినా, తెలీనట్లు నటిస్తాడు.

నాకు కూడ నాలోని 'వీక్‌నెస్' తెల్సు.

అందుకే

నేను శేఖర్‌ని ఎంతగానో బతిమాలాను.

నన్ను రావ్‌తో వంటరిగా వదిలి వెళ్లిపోవద్దని.

శేఖర్ తొణకడు.

నిండుకుండ.

రావ్‌ని నన్ను యిలా 'ఫ్రీగా' వదిలేసి ఎందుకు వెళ్లిపోతున్నాడు?

నా ఇంటెగ్రిటీని డౌట్ చేస్తూ 'స్పయింగ్' చేయటానికి తెలుగు సినీమా హీరో కాదు నా శేఖర్!

రావ్ మీద శేఖర్‌కి గురి

నా మీద శేఖర్‌కి నమ్మకం.

శేఖర్‌కి నా మీద వున్న ఈ నమ్మకాన్ని నేను మాత్రం దుర్వినియోగ పరుస్తానా?

రావ్ శేఖర్‌కి కలలోనైనా ద్రోహం చెయ్యగలడా?

పులి, మేక, గడ్డి —

నదిదాటి వెళ్లాలి.

చిన్నపడవ, ఇద్దరే ఎక్కాలి.

మూడో మేళంతో మునుగుతుంది పడవ.

గడ్డిని మేక తినేస్తుంది.

మేకని పులి తినేస్తుంది.

అన్నిటినీ సురక్షితంగా ఒడ్డుకి చేర్చాలి.

ఎలా? ఎలా?

సొల్వ్...

* * *

మెమోరియల్ గార్డెన్స్!

తాంతియా టోపీ స్మారక సమాధి.

నువ్వు లాన్‌లో సిమెంట్ బెంచీమీద కూర్చొని వున్నావ్.

మేకపిల్లలకి హార్లిక్స్ బిస్కట్లని తినిపిస్తూ, పాపని ఆడిస్తూ రావ్

నీకు సన్నగా ఏమిటో చెప్పలేని బాధ గుండెల్లో...

మళ్లీ గాభరా,

నీర్సం, వణుకు.

రావ్ తోటమాలి అనుమతితో పువ్వుల మొక్కల్ని త్రవ్వి తీస్తున్నాడు నీ కోసం!

నీ ఇంట్లోని నీ తోటకోసం!

నీకు గాభరా ఎక్కువైంది.

'వెళ్లిపోదాం'

'అప్పుడే?' అంటున్నాడు రావ్.

'నాకు అదోలా వుంది'

మళ్లీ రిక్షా.

రిక్షాలో ముగ్గురం.

నీకు రాను రాను గాభరా ఎక్కువౌతోంది.

అగర్వాల్ మెడికల్ స్టోర్స్...

నువ్వు రిక్షావాడిని ఆపమంటావు.

'లిబియమ్' తెచ్చిపెడతారా?

రావ్ రిక్షాదిగి, మాత్ర తెచ్చిపెట్టాడు.

గ్లాసుతో నీళ్లు.

నువ్వు మాత్రని మింగావు.

'ఎలావుంది'? రావ్.

'ఇంటికి పోదాం'.

మౌనంగా పాప, నేను, రావ్, ఇల్లు చేరుకున్నాం.

ఇల్లు.

ఇంట్లో రావ్ తను తెచ్చిన మొక్కల్ని కుండీల్లో పాతుతున్నాడు.

వీధితలుపు చప్పుడు.

గడియని తీస్తావ్ నువ్వు.

శేఖర్ !

అన్నీతెలిసీ తెలీనట్లు విశాలంగా నవ్వుతూ శేఖర్.

ఇప్పుడు నలుగురం.

పాప, రావ్, శేఖర్, నేను.

టీ, బిస్కట్లు.

నీకు గాభరా తగ్గి సడన్‌గా రిలీఫ్ కల్గుతుంది.

కానీ ...

శేఖర్ యూనియన్ మీటింగ్ అంటూ, నువ్వు అప్పటివరకూ అనుభవించిన 'రిలీఫ్'ని అకస్మాత్తుగా భంగపరుస్తూ వెళ్లిపోయాడు.

నీకు బాధ.

బాధలో భయం.

ఏమిటీ పరీక్ష నాకు ?

పాప ఆడుకుంటూ నే ఆదమరచి నిద్రపోయింది.

ఇంక మిగిలింది ఇద్దరం !

నేను, రావ్ !

రావ్ ఒక అయస్కాంతం.

నా ఇనపగుండెని తనవైపు లాగుతున్నాడు.

మనస్సుకీ, ఆత్మకీ ఎక్కడా పొత్తు కుదరటంలేదు. రెండూ సమానాంతరంగా పోతున్నాయి.

శేఖర్ అర్ధరాత్రి మీటింగ్‌నించి వచ్చే వరకూ మంత్రముగ్ధలా రావ్‌మాటలు వింటూ కూర్చున్నావ్ నువ్వు.

* * *

రేపు రావ్ వెళ్లిపోవాలిట.

రావ్ డ్రాయింగ్ రూంలో పార్టీ వర్కర్సుతో డిస్కషన్స్‌లో వున్నాడు.

శేఖర్ ఉదయమే మళ్లీ మీటింగ్ అంటూ వెళ్లిపోయాడు.

పాప ప్రశాంతంగా నిద్రపోతోంది.

రాత్రి గంట పది.

మిగిలింది వంటరిగా నువ్వు.

రావ్ వెళ్లిపోతే కలిగే 'లోటు'ని తల్చుకుని బాధపడుతూ రావ్ బట్టల్ని సర్దుతున్నావ్ నువ్వు. అకస్మాత్తుగా రావ్ నీ గదిలోకి వచ్చాడు.

నీ బాధనీ, నీలోని విషాదాన్ని, నీ చిరునవ్వు వెనుక దాచుకోవటానికి సమయం యివ్వకుండానే, నీ ముందు నీ ముఖంలోని విషాదాన్ని చదువుతూ రావ్ !

నీ కళ్లల్లో అనుకోకుండా, ఆపుకోలేనన్ని నీళ్లు ! ఆ విషాద సమయంలో—

నీ కన్నీళ్లలో—

రావ్ నీకు రావ్ మీద వున్న 'ప్రేమ' ని చూడగలిగాడేమో !

కానీ ...

నీ హృదయంలోని 'సీత' ని చూడగలిగాడో లేదో రావ్ ?

ఏమో !

రావ్ హఠాత్తుగా నిన్ను తన వైపుకి తిప్పుకుని ముద్దు పెట్టుకోబోతూ వుంటే, వారించి, వెక్కివెక్కి ఏడుస్తున్న నీ హృదయంలోని 'రాధ' రాధ ప్రక్కనే ఒదిగివున్న 'సీత'ని కూడ చూడగలిగిన రావ్ ఎడ్వాన్స్ కాలేకపోయాడు.

నీకు సడన్‌గా రావ్ నించి రిలీఫ్ !

దీని కంతటికీ అర్థం ఏమిటి ?

మళ్లీ నీలో దుఃఖం గట్లు తెంచుకుంది.

గిల్ట్ ...

సిన్ ...

శేఖర్—

రావ్ భార్య

రావ్ పిల్లలు—

వీళ్లంతా నన్ను అర్థం చేసుకోగలరా ?

శేఖర్‌కి అంతా చెప్పాలి.

అంతా...

అంతా—

మా యిరువురి నడుమ ఎటువంటి 'ముడి' పడకూడదు.

అలసి ఆకలితో వచ్చిన శేఖర్‌కి

కడుపునింపుకోమని కన్నీళ్లతో అందించిన చేదు నిజాన్ని శేఖర్ జీర్ణం చేసుకుని నవ్వుతున్నాడు.

ఎప్పటిలా

స్ఫటికంలా స్వచ్ఛంగా

'స్పందన'కి అతీతుడిలా

వెన్నెల సౌరభంలా

విశాలంగా...

నా కన్నీళ్లని పన్నీరుగా మారుస్తూ, తన బాహువులలో నన్ను బంధిస్తూ, మన యిరువురి నడుమ వేరెవరూ రాలేరని అభయమిస్తూ, నన్ను తనలో ఏకం చేసుకుంటూ, నాకు నా లోని 'సీత'ని మళ్లీ నాకు గుర్తుకు తెప్పిస్తూ నా శేఖర్.

* * *

సామాన్లు సర్దటం అయింది.

రావ్ వెళ్లిపోతున్నాడు.

ఇంతజరిగినా ఏమీ జరగనట్లు, ఎప్పటిలా నిర్మలంగా అందరం స్టేషన్‌కి 'సీ ఆఫ్' కి బయలుదేరాం.

స్టేషన్...

## గులాబీ పూలు

— జి. రామలక్ష్మి

గులాబీపూలంటే తలలో పెట్టుకునే వనుకునేరు. కాదు, ఇదిఒక తీపి పిండివంట. ఇదిముఖ్యమైనదీ, మీకు ఇష్టమైనదీను.

**కావలసిన వస్తువులు :** బియ్యంపిండి ఒక కిలో, మైదాపిండి అర్థ కిలో, పంచదార ఒకకిలో, యాలకులు 10.

**తయారుచేసే విధానము :—** పైనచెప్పిన ప్రకారము, బియ్యంపిండీ, మైదాపిండీ బజ్జీలపిండిలాగా కొద్దిగా, పల్చగా తడిపెట్టుకోవాలి. (బజ్జీల పిండిలాగా ఉంటే చాలు). తర్వాత స్టౌమీద బాణలిఉంచీ, నూనెమపోసీ, ఇనుప గులాబీ వ్వును పైన పాడుగాటి కాడని పట్టుకునీ, నూనెలో ములుగునట్లుగా ఉంచాలి. (ఈ ఇనుప గులాబీపువ్వును, బజారులో, ఎక్కడపడితే అక్కడ అమ్ముతారు వెల రూపాయి.) ఇదికూడా నూనెతోపాటు మరిగి, బాగా వేడి ఎక్కుతుంది. నూనెబాగా మరిగాకా, యీ గులాబీ పువ్వును అందులో నుంచీ తీసీ, మనము కలుపుకునీ ఉంచుకున్న పిండిలో ముంచి, వెంటనే నూనెలో మళ్లీ ఈ గులాబీపువ్వును ముంచాలి. ఆ వేడికి, గులాబీపువ్వు (అంటే, దానికి అంటుకున్న పిండి) ఊడీ, చక్కగా, పెద్దగా, గుల్లల్లాగ, విచ్చుకుంటుంది యిలాగే అన్ని గులాబీపూలు తయారుచేసుకున్నాక, పైనచెప్పిన పాళ్ల ప్రకారము పంచదారని లేతపాకం పట్టాలి (అంటే లేతపాకం ఉంటేచాలు.) తర్వాత ఈ గులాబీపూలను అందులో వేసి ఒక ఐదు నిమిషాలు ఉంచి, వేరే తీసెయ్యాలి. యివి చాలా రుచిగా, అచ్చు గులాబీపూల లాగానే ఉంటాయి. తయారు చేయటంకూడా సులభమే. నెలరోజులయినా నిలవఉంటాయి. పెద్దలూ, పిల్లలూ యీ స్వీట్ పిండివంటను ఎంతగానో యిష్ట పడతారు.

# ఇంతకీ నేనెవర్ని?

రైలు...

గ్రీన్ లైట్...

కదిలిపోతున్న రైల్లో రావ్.

నీ గుండెనికోస్తూ, ఆ బాధలో, ఎడబాటులో నీకు మళ్ళీ నీలోని 'రాధ'ని తట్టి లేపుతూరావ్ అతి దూరంగా వెళ్ళిపోతున్నాడు.

అందమైన నీలాకాశం లాంటి నీ హృదయంలో, కారుమబ్బులా ప్రవేశించిన రావ్ ప్రేమజల్లు నీపై కురిపించి, సప్త రంగుల ఇంద్ర ధనుస్సుని సృష్టించి వెళ్ళిపోతున్నాడు నీ నించి దూరంగా.

* * *

రావ్ ...

నీకో మెసేజ్ ...

నువ్వు నా హృదయానికి పులిమిన రంగులు మెల్లిగా మెల్లి మెల్లిగా కరిగిపోయి ఎప్పటిలా నా హృదయం అందమైన నీలాకాశంలాగానే విశాలంగా వుంటుంది. కానీ ...

కొద్ది క్షణాలు సప్త రంగులతో మెరిసిన ఇంద్రధనుస్సు 'ఇంకలేదు' అన్న వెల్తి మాత్రం కల్గుతూ వుంటుందేమో అప్పుడప్పుడు.

అప్పుడు ...

నా హృదయంలో నీ కొఱకు ఏర్పడ్డ 'సాఫ్ట్ కార్నర్' మేల్కొని లేస్తుందేమో!

కానీ ...

రావ్,

నువ్వు అప్పటికి నాకు ఒక జ్ఞాపకంగా మాత్రమే మిగులుతావు.

కానీ —

ఆ జ్ఞాపకం

సూర్యుడి లాంటిది,

అంటే —

అతి పవిత్రమైనది, ఎట్ దసేమ్ టైమ్

భస్మం చేయగల శక్తి కలది.

అర్థం అవుతోందా నీకు ?

నేను చెప్తున్నది ?

నీకు ఏమి చెప్పినా,

ఎలా చెప్పినా,

చెప్పినా, చెప్పకపోయినా,

నీకు అంతా అర్థం అవుతూనే వుంటుంది.

నిజమేనా ?

'ఎగ్రీ' అవుతావు కదూ ?

ఉదయించిన సూర్యుడు, అందమైన సాయంత్రంగామారి అంధకారమైన రాత్రిలో ఎలా మాయమైపోతాడో అలాగే ...

నువ్వు

నా హృదయంలో ఒక "సాఫ్ట్ కార్నర్" గా ఉదయించి, అందమైన సాయంత్రం లాంటి అనుభూతిని నాలో కల్గించి, అంధకారమైన రాత్రిలాంటి ఎడబాటుతో అస్తమించావు నువ్వు నాలోంచి.

ఇప్పుడు నీ గొంతు నాకు వినిపించదు.

నిన్ను నేను చూడలేను.

ఎంత అంధకారం !

ఎంత దూరం !

మన మధ్యని ఇప్పుడు.

అంటే,

ఈ క్షణంలో—

కానీ...

ఆ అంధకారంలోనే తరచి తరచి చూస్తే మిణుకు మిణుకు మని మెరుస్తూ కన్పించే ఒకే ఒక్క ఆకాశదీపం లా నువ్వు మెరుస్తూ వుంటావు.


నా హృదయంలో అప్పుడప్పుడు,

అంటే—

అదే—

సప్తరంగుల ఇంద్ర ధనుస్సు నీలాకాశంలో యికలేదు అన్న వెల్తి కల్గినప్పుడు...

మనం దూరింది ఎవరో పెద్ద రచయిత్రి ఇల్లులా ఉంది గురూ!




# చిగురించిన జీవితం

(30 వ పేజీ తరువాయి)

ఆత్మాభిమానం వారికుంటుంది." అనేసిందితెలిగ్గా.

రామరాజు మరేం మాట్లాడలేదు. అతనిమొదడు ఆలోచిస్తూనేవుంది. శ్రీనివాస్ మనస్తత్వాన్ని ఆకళింపు చేసుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడు.

కొద్ది క్షణాల తర్వాత, శ్రీధర్ వచ్చాడు.

"శ్రీనివాస్ రాలేదా !" ఆతృతగా అడిగింది. యశోదమ్మ.

"ఏదో టెలిగ్రామ్ వచ్చిందట... వూరి కెళ్ళినట్టు ప్రక్కింటాయన చెప్పాడు." అన్నాడు శ్రీధర్.

యశోదమ్మ తెల్లబోయింది. ఆమె మొహంలో ఏదో అవ్యక్తమైన భయం తొంగిచూసింది.

"అదేమిటి ? వూరికెళ్ళి వచ్చినట్టు సీతతో చెప్పాట్ట. మళ్ళీ వెళ్ళడమేమిట్రా ?" ఆరాటంతో అందామె.

"వెళ్ళాయి అక్కడికి వెళ్ళిందా !" అదోలా చూస్తూ అన్నాడు శ్రీధర్.

"అవున్రా ! నిన్నను వెళ్ళింది. ఇవ్వాళ మనింటి కొస్తానని చెప్పాట్టకూడాను."

"అయ్యుండొచ్చు. ఏదో టెలిగ్రామ్ వచ్చినట్టు తెలిసిందిగా ! ఎక్కడికో వెళ్ళివుంటాడు. వచ్చేస్తాడులే..." అనేసి లోపలికి వెళ్ళిపోయాడు. శ్రీధర్.

"అవును యశోదా ! వస్తాడులే... పద లోపలికి" అంటూ లేచాడు, రామరాజు.

విషయం తెలీదుగాబట్టి, తండ్రీ కొడుకులకి ఆరాటం యెట్లాగా వుండదు. ఎటొచ్చీ, తాను సీతతోపాటు కుమిలిపోతోంది.... ఇప్పుడేం చెయ్యడం? శ్రీనివాస్ తిరిగి వస్తాడనే ఆశతోనే ఎదురుచూడాలి.. తప్పదు.. అనుకుంటూలోపలికి నడిచిందియశోదమ్మ, ఆమె మొహంలో కత్తివేటుకి నెత్తురుచుక్క లేనట్టుగా అగుపిస్తోందంటే ఆశ్చర్యంలేదు.

"సీతా !" కేకవేసింది.

తన గదిలో మంచం మీద ఒరిగి కుమిలి కుమిలి విలపిస్తోన్న సీత చప్పునలేచి మొహం, కళ్ళు ఒత్తుకుని

"వస్తున్నానమ్మా..." అంటూ కేకవేసింది.

(ఇంకా వుంది)